# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

పత్రికా ప్రకటన

తేది 30.05.2017.

## విభిన్న తరహా దొంగతనాలు చేయు అంతర్ జిల్లా నేరస్థుల అరెస్టు

**సుమారు 10 లక్షల రూపాయల చోరీ సొత్తు స్వాధీనం (300గ్రాముల బంగారపు ఆభరణాలు,టి.వి -1, మోటారు సైకిల్స్-2, కెమెరా-1, సెల్ ఫోన్స్)**

**************

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి. గౌతం సవాంగ్ ఐ.పి.యస్. గారి ఆదేశాల మేరకు సి.సి.యస్ పోలీస్ వారు అనుమానితులపై మరియు పాత నేరస్తులపై గట్టి నిఘాను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ క్రమంలో సి.సి.యస్ పోలీస్ వారికి వచ్చిన పక్కా సమాచారం మేరకు ది. 30.05.2017న విజయవాడ, రామవరప్పాడు రింగు సెంటర్ వద్ద పల్సర్ మోటారు బైక్ పై అనుమానంగా తిరుగుతున్నట్లు వచ్చిన సమాచారంతో ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. ఈ విచారణలో సదరు నిందితులు గతంలో వారు విజయవాడలో, నేరాలకు పాల్పడినట్లు తెలిసింది. జైలు నుండి బయటకు వచ్చిన తరువాత నుండి షేక్ ఇమ్రాన్ విజయవాడ కమిషనరేట్ పరిధిలో గవర్నర్ పేట, కృష్ణ లంక, భవానిపురం, పటమట పోలీస్ స్టేషన్లలో మరియు విశాఖపట్నం, రాజమండ్రి, కాకినాడ, తాడేపల్లి గూడెం, ఏలూరులలో పలు దొంగతనాలకు పాల్పడుతున్నట్లు మరియు గుంటూరు జిల్లా, పెద్దకాకాని ఏరియాలో మానభంగం కేసులో నేరస్తుడిగా వెల్లడవడంతో సదరు నిందితులను ( వీటిలో భవానిపురం ఏరియాలోని రెండు నేరాలు, పటమట ఏరియాలో ఒక నేరం మరియు తాడేపల్లి గూడెంలో ఒక నేరాలను ఇమ్రానుతో కలిసి విజయవాడ, వించిపేటకు చెందిన షేక్ నిజాముద్దీన్ ( 19 సం..) నేరాలు చేసినాడు) అరెస్ట్ చేసి, సుమారు రూ. 10 లక్షల విలువైన చోరిసొత్తును స్వాధీనం చేసుకోవడం జరిగింది.

వివరాల్లోకి వెళ్ళితే .... నిందితుడు విజయవాడ, వించిపేట, పంజా సెంటరుకు చెందిన షేక్ ఇమ్రాన్ అలియాస్ దివాన్ ఇమ్రాన్ (24 సం..) ఇతను చిన్నతనం నుండి వ్యసనాలకు బానిసై చెడుసావాసాలకు అలవాటుపడి దొంగతనాలను వృత్తిగా ఎంచుకుని కొంతమంది వ్యక్తులతో విజయవాడలో నేరాలకు పాల్పడి జైలుకు వెళ్ళినాడు. జైలు శిక్ష అనుభవించి బయటకు వచ్చిన తరువాత షేక్ ఇమ్రాన్ మరలా దొంగతనాలు చేయాలని నిర్ణయించుకుని, విజయవాఢ, విశాఖపట్నం, రాజమండ్రి, కాకినాడ, తాడేపల్లి గూడెం, ఏలూరులలో రాత్రి మరియు పగలు సమయాలలో పలు దొంగతనాలకు పాల్పడి దొంగతనాలు చేసేవాడు.

Scanned by CamScanner

ఈ క్రమంలో షేక్ ఇమ్రాన్ విజయవాడ, గవర్నర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో N.T.R కాంప్లెక్స్ వద్ద తులసి రాజేష్ గారికి చెందిన టి.వి, భవానిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో కోళ్ళ ఫారం రోడ్లో రాత్రిపూట తనుగుండాల శ్రీనివాస రెడ్డి గారి ఇంటి తలుపులు మూయడం మరిచిపోవడంతో వారింట్లో నగదు మరియు బంగారపు వస్తువులు మరియు R.T.C వర్క్ షాప్ ఎదురు సందులో సానికొమ్ము సుబ్బమ్మ గారు గుడి నుండి ఇంటికి వెళ్ళుచుండగా ఆమె మెడలో నుండి బంగారపు చైనుని తెంచుకుని వెళ్ళిన నేరాలు , పటమట పోలీస్ స్టేషన్ పరిధిలో రామలింగేశ్వరనగర్ లో కొమ్మువరపు మోహనరావు గారి ఇంట్లో వెనుక తలుపులు మూయడం మరిచిపోవడంతో వారింట్లో బంగారపు వస్తువులు, వెండి వస్తువులు, సెల్ ఫోన్ మరియు కెమెరా దొంగతనం చేసిన నేరం , కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ కాలనీలోని మద్దా సూరిబాబు గారు ఇంటి తలుపులు మూయడం మరిచిపోవడంతో వారింట్లో నగదు, బంగారపు వస్తువులు మరియు సిద్దార్ధ కళాశాల వద్ద, లబ్బీపేట ఏరియాలో ఏసుపోగు కనకదుర్గ గారు తన బంగారు ఆభరణాలు ఒక బాక్స్ లో పెట్టి ఐరన్ సేఫ్లో పెట్టగ పగటిపూట ఎవరు లేని సమయంలో ఇంటి తలుపులు తెరిచి ఉండడంతో ఆ ఐరన్ సేఫ్లోని ఆభరణాల బాక్స్ దొంగతనం చేసిన నేరాలు, ఏలూరు పరిధిలో -1 నేరం, తాడేపల్లి గూడెం పరిధిలో -2 నేరాలు, రాజమండ్రి పరిధిలో -1 నేరం, విశాఖపట్నం పరిధిలో -1 నేరం, కాకినాడ పరిధిలో -2 నేరాలు , పెద్దకాకాని పరిధిలో -1 నేరం చొప్పున మొత్తం 14 నేరాలకు పాల్పడినాడు ( వీటిలో భవానిపురం ఏరియాలోని రెండు నేరాలు, పటమట ఏరియా లో ఒక నేరం మరియు తాడేపల్లి గూడెంలో ఒక నేరాలను ఇమ్రానుతో కలిసి విజయవాడ, వించిపేటకు చెందిన షేక్ నిజాముద్దీన్ ( 19 సం..) నేరాలను చేసినాడు).

ది. 30.05.2017న రామవరప్పాడు సెంటర్ వద్ద పాత నేరస్థుడు అనుమానంగా తిరుగుతున్నట్లు వచ్చిన సమాచారంతో షేక్ ఇమ్రాన్ అలియాస్ దివాన్ ఇమ్రాన్ (24 సం..), షేక్ నిజాముద్దీన్ ( 19 సం..) అదుపులోకి తీసుకుని నిందితుల వద్ద నుండి ౩౦౦ గ్రాముల బంగారపు ఆభరణాలు, టి.వి -1, మోటారు సైకిల్స్-2, కెమెరా-1, సెల్ ఫోన్స్ మొత్తం సుమారు రూ. 10 లక్షల విలువైన చోరీసొత్తును స్వాధీనం చేసుకుని వీరిద్దరిని అరెస్టు చేయడం జరిగింది.

*********

Scanned by CamScanner